**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13.07-2018.**

## <u>లారీని అజాగ్రత్తగా నడిపి సీసీ కెమెరాలు కలిగిన స్తంభాన్ని గ్రుద్దిన కేసులో నిందితునికి జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.346/2018, సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన ఏలూరుకు చెందిన కోడే వెంకట సురేష్ కుమార్(49) ది.13.07.2018న 5వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.500/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ ఐ.సి.డి.సి ఆపరేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ నందు విధులు నిర్వహిస్తున్న కట్నం వీర వెంకట రామ రంగా వరప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ది.08.06.2018వ తేది ఉదయం 9.30 గంటల సమయంలో పకీర్‌గూడెం జంక్షన్ సమీపంలో ఉన్నటువంటి సీసీ కెమెరాలు కలిగిన స్తంబాన్ని పై నిందితుడు ఎపి16టిడబ్ల్యూ7167 నెంబరు గల లారీని అజాగ్రత్తగా నడిపి స్తంబాన్ని గ్రుద్ది సీసీ కెమేరాలను ధ్వంసం అవడానికి కారకుడైనాడు.

జరిగిన ప్రమాదం గురించి పటమట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పై నిందితుడు ది.13.07.2018న 5వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున మేజిస్ట్రేట్ శ్రీ జయబాబు గారు నిందితునకు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---